జైనథ్: గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు

ఆదిలాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న అధికారులు

బేల: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

జాతిపిత ఆశయ సాధనకు కృషి

- ఘనంగా గాంధీ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల సభ్యులు

ఉట్నూర్‌రూరల్: ఘన్‌పూర్‌లో..

బోథ్: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీపీ, సర్పంచ్

బోథ్, అక్టోబర్ 2: సీఎం కేసీఆర్ గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తు గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం బోథ్‌లోని గాంధీచౌక్‌లో సర్పంచ్ సురేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ సంధ్యారాణితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుక్మాణ్‌సింగ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, రమణాగౌడ్, ఎం సుభాష్, చట్ల ఉమేశ్, రోహిదాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాహెర్‌బిన్‌సలాం, కట్టా భూమేశ్, ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బోథ్ మండలంలోని గ్రామాల్లో..

మండలంలోని సొనాల, ధన్నూర్ (బీ), కౌర(బీ), పట్నాపూర్, మర్లపెల్లి, కుచులాపూర్, పొచ్చెర గ్రామాల్లో గాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, అక్టోబర్ 2 : నేరడిగొండలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాథోడ్ సజన్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఇచ్చోడ పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, నాయకులు మహేందర్‌రెడ్డి, లచ్చన్న, గులాబ్‌సింగ్, ప్రతాప్ సింగ్, సరిచంద్, ప్రదీప్, సురేందర్, నారాయణ, ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్‌లో..

జైనథ్, అక్టోబర్ 2 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోవర్ధన్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీడీవో గజానన్, సూపరింటెండెంట్ ముత్యంరావ్, సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, గణేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో..

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 2 : జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ప్రణీత, అధికారులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్, సెక్టోరియల్ అధికారి ఉస్మాన్, సత్యనారాయణ, అబ్దుల్, కంప్యూటర్ ఆపరేటర్ శివ పాల్గొన్నారు.

బేల మండలంలో..

బేల, అక్టోబర్ 2 : బేలతో పాటు గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ కుమార్, ఎంపీవో సమీర్‌హైమద్, సర్పంచ్‌లు ఇంద్రశేఖర్, విపిన్‌ఖోడే, తుకారాం, రాకేశ్, శంకర్, ఠాక్రే బేబితాయి, బాదు ఉపసర్పంచ్ వినోద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు జక్కుల మధుకర్, కోఆప్షన్ సభ్యుడు తన్వీర్‌ఖాన్, ఆడనేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్‌పవార్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తాంసి మండలంలో..

తాంసి, అక్టోబర్ 2: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు స్వప్నారత్నప్రకాశ్, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అశోక్, అలాలి జ్యోతిన రిసింగ్, కుంట సరిత కేశవ్ రెడ్డి, భరత్, సదానందం, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సంతోష్, ఉపసర్పంచ్ రేణుకారాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, వీడీసీ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి

ఇచ్చోడ, అక్టోబర్ 2 : మహాత్మా గాంధీని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో రాంప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాలు, గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమృత్‌రావ్, ఎంపీవో రమేశ్, ఉపసర్పంచ్ శిరీశ్, తహసీల్దార్ తుకారాం, డిప్యూటీ తహసీల్దార్ రామారావ్ పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండలోని మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల్లో ఎంపీడీవో సురేశ్, తహసీల్దార్ ప్రవీణ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతిపిత అడుగుజాడల్లో నడవాలి

బజార్‌హత్నూర్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలని ఉపసర్పంచ్ చట్ల విలాస్ అన్నారు.మండల కేంద్రంలోని యువచైతన్య యువజన సంఘం సభ్యులు, ఉపసర్పంచ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారుల్లో చెత్తను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మండలంలోని పిప్పిరి, దేగామ, జాతర్ల, భూతాయి, గిర్నూర్ గ్రామల్లోని ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాచకులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయన్న, చట్ల గజ్జయ్య, యువచైతన్య యువజన సంఘం సభ్యులు వర్ని సంతోష్, నరేశ్, దినేశ్, లోకేశ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్, అక్టోబర్ 2 : పరిసరాల శుభ్రత, పర్యావరణ సంరక్షణపై శ్రద్ధ తీసుకోవాలని భీంపూర్ వైద్యాధికారి నిఖిల్‌రాజ్ సూచించారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలో ఆయుష్మాన్‌భవ గురించి వివరించారు. అలాగే కరంజి(టీ, గిరిగాం, అర్లి(టీ), ధనోరా గ్రామాల్లో ఉపకేంద్రాల సిబ్బంది గాంధీ జయంతి, గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మడావి లింబాజీ , స్వాతిక, అజయ్, రమాబాయి, హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది సుజాత, సంధ్యారాణి, ప్రవీణ, జనాబాయి, నాయకులు పాల్గొన్నారు.

తలమడుగులో..

తలమడుగు, అక్టోబర్ 2 : మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో దీలీప్, సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, రైతు బంధుసమితి మాజీ మండలాధ్యక్షుడు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు ఆసం రవీందర్, సునీత రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 2 : మండలంలోని ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్, సర్పంచ్ పంద్ర లత గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. అదేవిధంగా లింగోజితండా గ్రామంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, వైస్‌ఎంపీపీ దావులే బాలాజీ, లక్కారంలో సర్పంచ్ రాథోడ్ జనార్దన్, హస్నాపూర్‌లో సర్పంచ్ ఉపేందర్, మత్తడిగూడలో సర్పంచ్ యశోద బాయి, పులిమగుడులో సర్పంచ్ సరిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిల్లీలోని రాజ్‌ఘట్ వద్ద నాగాపూర్ సర్పంచ్ జాదవ్ సునీల్ మహాత్మునికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఏ మల్లేశ్, నాయకులు శ్యాం, ముకుంద్, రవీందర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్, గాదిగూడ మండలాల్లో ..

నార్నూర్, అక్టోబర్ 2 : నార్నూర్, గాదిగూడ మండలాల్లో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్, మాన్కాపూర్ సర్పంచ్ రాథోడ్ సావీందర్, మాజీ ఎంపీపీ మెస్రం రూప్‌దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, బీఆర్ఎస్వీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొరల మహేందర్, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తలమడుగు: మండల పరిషత్ కార్యాలయంలో..

బజార్‌హత్నూర్: స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్న యువచైతన్య యువజన సంఘం సభ్యులు

ఇచ్చోడ: ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు